## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం ఏప్రిల్ 14, 2026 పేజీలు: 6


అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమాలకు

# శ్రీకారం

## ఏప్రిల్ 13 నుంచి కామారెడ్డి జిల్లాలో విస్తృత కార్యక్రమాలు



కంపు కొడుతుంది

# పట్టించుకోరా..?



రామారెడ్డి ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో చుట్టూరా వ్యర్థ పదార్థాలతో మలమూత్రాలతో దుర్భరమైన దుర్వాసనతో కూడిన బస్టాండ్ ప్రాంగణం. అనునిత్యం ఈ బస్టాండ్ ప్రాంగణంలో రోజుకు వందల మంది సేద తీరుతారు. అసలే ఎండాకాలం బస్సుల కోసం వేచి చూసే ప్రయాణికులు, సేద తీరేందుకు గ్రామ ప్రజలు మార్నింగ్ నుండి సాయంత్రం వరకు ఎప్పుడు బిజీ బిజీగా ఉండే ఈ ప్రాంగణం దుర్గంధంగా మారింది.




# పీడీఎస్ దందా ఆగేనా..?

## గతంలో పలు ఘనలు అధికారులు పర్యవేక్షించేనా..?



**బీర్కూర్, ప్రజాజ్యోతి, ఏప్రిల్ 13**

ప్రస్తుతం పేదలకు ఇబ్బందులు కలుగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూడు నెలల రేషన్ బియ్యం ను పంపిణీ చేస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. గతంలో నెల నెల రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుండగా లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేసిన ఆయా రైస్ డిపోలు ఆ బియ్యాన్ని అక్రమంగా పలు మిల్లులకు తరలిస్తున్నారు. ఇదే బియ్యాన్ని ఆ మిల్లుల యజమానులు రిసైక్లింగ్ చేసి మళ్లీ ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు తెలుస్తుంది. కామారెడ్డి జిల్లా

# అర్రైవ్ అలైవ్” అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం

కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 13. (ప్రజాజ్యోతి)
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా వ్యాప్తంగా రహదారి భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. పోలీస్, రవాణా, ఆర్ అ బి, విద్య, వైద్య శాఖల సమన్వయంతో “అర్రైవ్ అలైవ్” ఇతివృత్తంతో ఏప్రిల్ 13 నుండి 18 వరకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.

ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుదుతూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగవాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కలెక్టర్ చాంబర్ లో సోమవారం నిర్వహించారు.
ఈ సందర్భంగా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రణాళికలో భాగంగా చేపట్టే అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.
జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పాదచారులు, వాహనదారులకు రహదారి భద్రతపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సంబంధిత శాఖల అధికారులు తమ పూర్తి శక్తి సామర్థ్యాలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పీడీఎస్ దందా ఆగేనా..?





బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలంలోని ఆయా రైస్ మిల్లుల పిడిఎస్ దందాపై ప్రత్యే కథనం.
గతంలో పలు కేసులు...
బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలంలో గతంలో పలు రైస్ మిల్లులకు భారీగా పిడిఎస్ బియ్యం తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నా ఘటనలు ఉన్నాయి. దీనికి తోడు బీర్కూర్ ఉమ్మడి మండలంలో రెండు, మూడు నెలల క్రితమే కొన్ని పిడిఎస్ బియ్యం మిల్లులకు తరలిస్తుండగా అధికారులు పట్టుకున్నారు. వారిపై చర్యలు సైతం తీసుకున్నారు. ఓ మిల్లు ను పది రోజుల వరకు మూసి ఉంచిన ఘటన సైతం ఉంది

అర్ధరాత్రి వస్తున్న పిడిఎస్..?

గతంలో ఆయా ప్రాంతాల నుంచి బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలంలోని పలు మిల్లులకు పిడిఎస్ భారీగా వస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయం పలు పత్రికల్లో గతంలో కథనాలు ప్రచురితం కావడంతో అధికారులు పర్యవేక్షణ పెట్టగా నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లో భారీగా పిడిఎస్ బియ్యంను పోలీసులు, అధికారులు పట్టుకున్నారు. ప్రస్తుతం మూడు నెలల రేషన్ బియ్యం లబ్దిదారులకు అందగా గ్రామాల్లో తిరుగుతూ కొందరు బియ్యం సేకరించగా, మరికొందరు రైస్ డిపోలు ఈ రేషన్ బియ్యం కొనుగోలు చేసి పలు మిల్లులకు తరలిస్తున్నట్లు తెలుస్తుంది.

అధికారులు పర్యవేక్షణ పెట్టేనా...?
బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలలో పిడిఎస్ దందాపై భారీగా ఆరోపణలు వెల్లువెతుతున్నాయి. ఈ విషయంపై అధికారులు పర్యవేక్షణ పెడితే ఈ పిడిఎస్ దందాను అరికట్టవచ్చు. మరీ అధికారులు పిడిఎస్ దందాపై పర్యవేక్షణ పెడతారా..? లేదా..? అనేది వేచి చూడాల్సిందే.

# గంజాయి రహిత గ్రామమే లక్ష్యంగా గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం

**యువత మేలుకో గంజాయి మానుకో**

**గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి**



జక్రాన్ పల్లి , ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి )
జక్రాన్ పల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ సర్పంచ్ రొయ్యల లాస్య నరేష్ , అధ్యక్షతన తీర్మానం యువకుల భవిష్యత్తు కొరకు , పిల్లల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని మూడు తీర్మానాలు చేయడం జరిగింది
మొదటి , తీర్మానం .. గ్రామంలో ఎవరైనా గంజాయి అమ్మిన తాగిన వారి సమాచారాన్ని ఇచ్చిన వారికి 5000 రూపాయల బహుమతి ఇవ్వబడును సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచబడును .

రెండవ , తీర్మానం .. 21 సంవత్సరాల లోపు పిల్లలకు సిగరెట్లు అమ్మిన , గుట్కాలు అమ్మిన ,మద్యం అమ్మిన మరియు ఇతర హానికరమైన మత్తు పదార్థాలు అమ్మిన షాపు యజమానికి 10,000 రూపాయలు జరిమానా విధించబడును .

మూడవ , తీర్మానం .. ఐస్ క్రీమ్ బండ్లు గ్రామంలోకి అమ్మడానికి రాకూడదు ఒకవేళ వచ్చినచో వారికి 5000 రూపాయల జరిమానా విధించబడును .

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గట్టు వినోద్ , పంచాయతి సెక్రటరీ దివ్య , వార్డు సభ్యులు శ్రీధర్ , శేఖర్ , ముత్తన్న , విశాల్ , దినేష్ , రవి , గంగు భాయ్ , అభిజ్ఞ , కవిత , ఫీల్డ్ అసిస్టెంట్ గంగా నరసయ్య , తదితరులు పాల్గొన్నారు



# కంపు కొడుతుంది పట్టించుకోరా..?





చుట్టుపక్కల విసర్జిత పదార్థాలు విచ్చలవిడిగా పడేయడం అదేవిధంగా ప్రయాణికులకు,స్థానికులకు కనీసం మంచినీటి సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా బస్టాండ్ ప్రాంగణంలో మలవిసర్జన విపరీతంగా పెరిగిపోయింది. బస్టాండ్ ప్రాంగణాన్ని శుభ్రం చేయాలని చుట్టుపక్కల ఉన్న దుకాణాల సముదాయాలు గ్రామపంచాయతీ అనుమతులు మేరకు సవరించి, బస్టాండ్ ప్రాంగణం పెచ్చులూడుతున్న విషయాన్ని గమనించాలని అదేవిధంగా పెయింటింగ్ వేయించి నేమ్ బోర్డు పెట్టాలని, ప్రయాణికులకు గాని ప్రజలకు గాని ఇబ్బంది లేకుండా చూడాలని గ్రామ సర్పంచ్ ను పాలకవర్గాన్ని కోరుతున్నారు.

# ఇది రైతు ప్రభుత్వం

మోర్తాడ్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి ) రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని పి ఐ సి చైర్మన్ నల్ల రాజేశ్వర్ అన్నారు. మోర్తాడ్ సొసైటీ ఆధ్వర్యంలోని మోర్తాడ్ వడ్యాట్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తుందని, ప్రభుత్వం ప్రజలకు దగ్గరవుతుంటే జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని మాట్లాడినా తాము మాత్రం ప్రజల రైతుల సంక్షేమం కోసమే నిరంతరంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ఎల్లల శ్రీనివాస్ ఏఎంసి డైరెక్టర్ మహిపాల్, మోర్తాడ్ గ్రామ సర్పంచ్ భోగా ఆనంద్ ఉప సర్పంచ్ సామ శ్రీనివాస్, నాయకులు పుప్పాల అశోక్, జెడి పెద్ద గంగారం, జెడి చిన్న గంగారం, నాగభూషణ్, శ్రీధర్, తాసిల్దార్ కృష్ణ వ్యవసాయ అధికారి హరీష్ తో పాటు గ్రామ రైతులు సంఘ కార్యదర్శి కాశీరాం సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



# హజ్ యాత్రికుల కోసం శిక్షణ వైద్య శిబిరం

## – ముఖ్యఅతిథిగా మహమ్మద్ అలీ షబ్బీర్



కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 13. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో దేవునిపల్లి లోని లక్ష్మీదేవి ఫంక్షన్ హాల్‌లో ఈ ఏడాది హజ్‌కు వెళ్లనున్న యాత్రికుల కోసం హజ్ శిక్షణ శిబిరం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రారంభమైన ఈ శిక్షణ శిబిరం మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగగా, జిల్లాకు చెందిన హజ్ యాత్రికులందరూ పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణ పొందారు. ఈ శిక్షణ శిబిరాన్ని ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.
కార్యక్రమంలో మైనార్టీ మత పెద్దలు మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమాశ్రీనివాస్ కూడా పాల్గొని యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా మత పండితులు హజ్ యాత్రకు సంబంధించిన ముఖ్యమైన ధార్మిక నియమాలు, విధి విధానాలు, హజ్ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ప్రయాణ ఏర్పాట్లు, వసతి, రవాణా తదితర లాజిస్టిక్ అంశాలపై యాత్రికులకు సమగ్ర అవగాహన కల్పించారు.
హజ్ యాత్రలో ఎదురయ్యే సమస్యలు, వాటికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా స్పష్టంగా వివరించారు. మహిళా హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక సౌకర్యాలు, ప్రత్యేక కూర్చోవడం మరియు మార్గనిర్దేశం ఏర్పాటు చేయడం విశేషం.
శిక్షణ శిబిరంలో పాల్గొన్న హజ్ యాత్రికులు తమ సందేహాలను నేరుగా మత పండితులు, నిర్వాహకులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ శిక్షణ శిబిరం వల్ల హజ్ యాత్రను సక్రమంగా, భక్తి భావంతో, సురక్షితంగా నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని యాత్రికులు తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.
హజ్ యాత్రికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ నుంచి హజ్‌కు వెళ్లే ప్రతి యాత్రికుడికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. మక్కాలో కూడా ఇక్కడి నుంచి వెళ్లే హజ్ యాత్రికుల కోసం




ప్రత్యేక ఏర్పాట్లు, సహాయ సేవలు, సౌకర్యాలు అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో హజ్ యాత్రికులు పాల్గొని శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేశారు.

# ఒంటరి మహిళపై దాడి చేసి బంగారం దోపిడీ

- 24 గంటల్లోనే నిందితుడిని పట్టుకున్న భిక్నూర్ పోలీసులు
-మెరుపు వేగంతో స్పందించిన పోలీసులు: దోపిడీకి గురైన 5 తులాల బంగారం రికవరీ
- నిందితుడు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు
-కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి,

కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 13. (ప్రజాజ్యోతి)
ఆదివారం రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో భిక్నూర్ గ్రామం గాజులపేట గల్లీలో ఒంటరిగా నివసిస్తున్న ఉప్పరి లచ్చవ్వ ఇంటిలోకి గుర్తుతెలియని వ్యక్తి ప్రవేశించి, ఆమెపై రోకలి బండతో దాడి చేసి మెడలో ఉన్న బంగారు పూస్తేల తాడు మరియు గుండ్లను దోపిడీ చేసి పరారయ్యాడు. ఈ ఘటనపై బాధితురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భిక్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, చైతన్య రెడ్డి పర్యవేక్షణలో భిక్నూర్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సీసీటీవీ దృశ్యాలు మరియు అత్యాధునిక సాంకేతిక ఆధారాలను అత్యంత చాకచక్యంగా విశ్లేషించిన పోలీసులు, నేరం జరిగిన 24 గంటల లోపే నిందితుడు గజ్జ స్వామి (54)ని భిక్నూర్ చర్చ్ గేట్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు తాను చేసిన నేరాన్ని అంగీకరించగా, అతని వద్ద నుండి దోచుకున్న బంగారు ఆభరణాలు మరియు నేరానికి ఉపయోగించిన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
కేసు వివరాల్లోకి వెళ్తే:భిక్నూర్ గ్రామం గాజులపేట గల్లీకి చెందిన నిందితుడు గజ్జ స్వామి, అదే ప్రాంతంలో ఒంటరిగా నివసిస్తున్న ఉప్పరి లచ్చవ్వ కదలికలపై కొంతకాలంగా నిఘా పెట్టాడు. ఆమె ఒంటరిగా ఉండటం, పైగా ఒంటిపై బంగారం ధరించడాన్ని గమనించిన నిందితుడు, ఎలాగైనా ఆ సొత్తును దోచుకోవాలని పథకం రచించాడు. ఈ నెల 12వ తేదీ రాత్రి 8:30 గంటల సమయంలో, ఎవరూ గుర్తుపట్టకుండా



ఉండేందుకు నిందితుడు ముందుగానే సిద్ధం చేసుకున్న మాస్క్ మరియు క్యాప్ ధరించి బాధితురాలి ఇంటిలోకి ప్రవేశించాడు. లోపలికి వెళ్లగానే ఎవరూ రాకుండా తలుపులు గడియపెట్టి, ఇంట్లో ఉన్న రోకలి బండతో బాధితురాలిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. ఆమె తీవ్ర భయాందోళనకు గురైన సమయంలో, ఆమె మెడలో ఉన్న సుమారు 5 తులాల బంగారు ఆభరణాలను (పూస్తేల తాడు, గుండ్లు) బలవంతంగా లాక్కొని, బయట సిద్ధంగా ఉంచుకున్న తన బైక్‌పై వేగంగా పరారయ్యాడు. నిందితుడిని అరెస్ట్ చేసి, అనంతరం రిమాండ్‌కు తరలించడం జరిగింది.
నిందితుడి వివరాలు:గజ్జ స్వామి (54 సం:), నివాసం: గాజులపేట గల్లీ, భిక్నూర్ గ్రామం.
స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు: 1. 40 గ్రాముల బంగారు పూస్తేల తాడు 2. 10 గ్రాముల బంగారు గుండ్లు 3. నేరానికి ఉపయోగించిన బైక్ 4. మొబైల్ ఫోన్ 5. రోకలి బండ మరియు మాస్క్ క్యాప్
అత్యంత చాకచక్యంగా వ్యవహరించి, కేవలం 24 గంటల్లోనే కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన సీఐ సంపత్ కుమార్, ఎస్ఐ అంజనేయులు మరియు వారి బృందాన్ని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారని కామారెడ్డి ఏఎస్పీ తెలిపారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆహ్వానం





రాజంపేట ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)
భారత రాజ్యాంగ నిర్మాత, నవభారత సూర్యుడు డాక్టర్ బి అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను రాజంపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల అధ్యక్షులకు ఆహ్వానం అందజేశారు. తహసీల్దార్ జానకి, కేజీబీవీ హాస్టల్ ప్రిన్సిపాల్ శ్రీవాణి, ఎస్సై రాజు, సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్, ఉప సర్పంచ్ మీర్ ఇమ్రాన్ అలీ, ఆహ్వానించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షులు కర్ల రవికుమార్, గ్రామ అధ్యక్షులు ధర్మపురి, గజ్జి రాజా నరసయ్య, దుబ్బల గంగారం, రంగెళ్ళ రమేష్, దొమ్మాట సుదర్శన్, దొబ్బల భీమయ్య, యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి ..



నాగిరెడ్డిపేట్,ఏప్రిల్13(ప్రజాజ్యోతి);
నాగిరెడ్డిపేట మండలంలోని 17 గ్రామాలలో 36 మంది లబ్దిదారులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు లబ్దిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషితో తమండలానికి 36 చెక్కులను మంజూరు చేయించారని ఈ సందర్బంగా ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంజూరైన చెక్కులను మాల్తుమ్మెద గ్రామంలో లబ్దిదారులకు గ్రామా సర్పంచ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు చెక్కులు పంపిణి చేశారు.

## నేడు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పర్యటన...



నాగిరెడ్డిపేట్,ఏప్రిల్13(ప్రజాజ్యోతి);
నాగిరెడ్డిపేట్ మండలంలో పలు గ్రామాల్లో నేడు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు మండల కేంద్రంలోని అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1:30 గంటలకు మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ ప్రారంభోత్సవం చేస్తారని,అనంతరం మండలంలోని జప్తి జానకంపల్లి ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని సాయంత్రం 4:30 గంటలకు బొల్లారం గ్రామంలోని మహిళా సమాఖ్య భవనం,సీసీ రోడ్ల పనులను పరిశీలిస్తారని ఆయన పేర్కొన్నారు. కావున మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.

# క్షేత్ర సహాయకులకు నగదు బహుమతి అందజేసిన జిల్లా కలెక్టర్





కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 13. (ప్రజాజ్యోతి)

కమీషనర్ పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, హైదరాబాద్ ఆదేశానుసారం కామారెడ్డి ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లావ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎన్ఎమ్ఎమ్ఎస్ (ఎన్.ఎం.ఎం.ఎస్) యాప్‌లో ముఖ గుర్తింపు ఆధారిత నమోదు ద్వారా అత్యధిక కూలీల హాజరు నమోదును చేసిన క్షేత్ర సహాయకులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సత్కరించారు. నాగిరెడ్డిపేట్ మండలం, లింగంపల్లి కలాన్ గ్రామానికి చెందిన ఎస్. అంజయ్య (238 కూలీల నమోదు), సదాశివనగర్ మండలం, మర్కల్ గ్రామానికి చెందిన కె. రాములు (216 కూలీల నమోదు), బిక్కనూరు మండలం, తిప్పాపూర్ గ్రామానికి చెందిన కె. నరేష్ (197 కూలీల నమోదు) అను క్షేత్ర సహాయకులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక్కొక్కరికి రూ.1000 నగదు బహుమతి అందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మధుమోహన్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. సురేందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ గా కనుకంటి రాములు ఎంపిక

**--మర్కల్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కనుకంటి రాములు ఉత్తమ క్షేత్ర సహాయకులుగా ఎంపిక**

**-216 కూలీల సంఖ్య (చీ.వీ.వీ.గా) యాప్ ముఖ గుర్తింపు హాజరు**

**-కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా నగదు బహుమతి అందుకున్న రాములు**



సదాశివనగర్, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)

సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కనకంటి రాములు. కామారెడ్డి జిల్లా ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ గా ఎంపిక. నగదు బహుమతి తో ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్. కలెక్టర్ మాట్లాడుతూ కమిషనర్ పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ హైదరాబాద్ ఆదేశానుసారం కామారెడ్డి ఐ డి ఓ సి సమావేశ మందిరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ లో ముఖ గుర్తింపు ఆధారిత నమోదు ద్వారా సదాశివనగర్ మండలంలో అత్యధిక కూలీల హాజరు 216 నమోదును చేసిన క్షేత్రసహాయకుడి నగదు బహుమతి అందించి ప్రోత్సహించడం జరిగింది. అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మధుమోహన్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం సురేందర్. ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ ను సన్మానించిన ఎంపీడీవో:---

సదాశివనగర్ మండల ప్రజా పరిషత్ అధికారి సంతోష్ కుమార్. తమ సిబ్బందితో మండల ప్రజా పరిషత్ ఆఫీసులో ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ గా ఎంపికైన మర్కల్ ఫీల్డ్ అసిస్టెంట్ రాములు. ను తమ సిబ్బందితో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ అధికారులు, వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# నిషేధిత ఆల్ప్రాజోలామ్ అక్రమ రవాణా భగ్నం

**– 101 గ్రాముల స్వాధీనం**

**-ఇద్దరు నిందితులు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు**

కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 13. (ప్రజాజ్యోతి)



ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజా రెడ్డి

ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత మత్తు పదార్థమైన ఆల్ప్రాజోలామ్ అక్రమ రవాణా మరియు విక్రయానికి యత్నిస్తున్న వ్యక్తులపై పోలీసులు వేగంగా స్పందించి చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో 101 గ్రాముల ఆల్ప్రాజోలామ్‌ను స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. పోలీసుల దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం.. కొత్తపల్లి గ్రామానికి చెందిన ప్రధాన నిందితుడు పులి రమేష్, తన వద్ద ఉన్న ఆల్ప్రాజోలామ్‌ను విక్రయించడానికి తన స్నేహితుడైన ఒలేపు రమేష్ మరియు మధ్యవర్తి హసన్‌పల్లి అనిల్ కుమార్‌తో కలిసి పథకం రచించాడు. ఈ నిషేధిత పదార్థాన్ని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చెప్పర్తి ఈశ్వర్ గౌడ్‌కు విక్రయించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ డీల్ కుదుర్చుకున్నందుకు గాను అనిల్ కుమార్‌కు ఐదు వేల రూపాయల పారితోషికం ఇస్తానని ఆశ చూపిన పులి రమేష్, ముందుగా రెండు వేల రూపాయల నగదును కూడా అందజేశాడు.అరెస్ట్ జరిగిన తీరును పరిశీలిస్తే..ఈ నెల 11వ తేదీ సాయంత్రం పులి రమేష్ సూచనల మేరకు అనిల్ కుమార్ తన బజాజ్ సిటీ-100 మోటార్ సైకిల్‌పై గండిమాసానిపేట్‌లోని ఒలేపు రమేష్ నివాసానికి చేరుకున్నాడు. అక్కడ ఎలక్ట్రానిక్ యంత్రంతో తూకం వేసి సిద్ధంగా ఉంచిన 101 గ్రాముల ఆల్ప్రాజోలామ్ ప్యాకెట్‌ను తీసుకున్నాడు. ఈ పదార్థాన్ని కొనుగోలుదారుడికి నమూనా (శాంపిల్) చూపించేందుకు గండిమాసానిపేట్ గ్రామ గేటు వద్దకు వెళ్తుండగా, విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎల్లారెడ్డి పోలీసులు మాటు వేసి అతడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనిల్ కుమార్ ఇచ్చిన సమాచారంతో ఒలేపు రమేష్‌ను కూడా అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ప్రధాన నిందితుడు పులి రమేష్ పరారీలో ఉండగా, అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.

నిందితుల వివరాలు

1.పులి రమేష్ (ఏ-1) – కొత్తపల్లి గ్రామం. 2. హసన్‌పల్లి అనిల్ కుమార్ (ఏ-2) --- కొత్తపల్లి గ్రామం, ఎల్లారెడ్డి మండలం.3. ఒలేపు రమేష్ (ఏ-3) --- గండిమాసానిపేట్ గ్రామం, ఎల్లారెడ్డి మండలం.

ఈ కేసును జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు, ఎల్లారెడ్డి డి.ఎస్.పి గా. శ్రీనివాసరావు పర్యవేక్షణలో, సీఐ డి. రాజారెడ్డి, సిసియస్ ఇన్స్పెక్టర్ రామన్, ఎస్సై బి. మహేష్ మరియు సిసిఎస్ ఌ స్థానిక పోలీస్ సిబ్బంది సంయుక్తంగా చాకచక్యంగా దర్యాప్తు చేసి 24 గంటల్లో ఛేదించారు. కేసును సమర్థవంతంగా ఛేదించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# గాంధారిలో ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

**వైద్య, పోలీస్ శాఖలకు ఎంఈఓ కృతజ్ఞతలు**

గాంధారి ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)

గాంధారి మండల కేంద్రంతో పాటు పోతంగల్ కలాన్‌లో నిర్వహించిన పదో తరగతి ఎస్ ఎస్ సి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. గత కొన్ని రోజులుగా కొనసాగిన ఈ పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా పూర్తయ్యాయి.పరీక్షల చివరి రోజు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరీక్షలు పూర్తి చేసి కేంద్రాల నుంచి బయటకు వచ్చారు. అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పరీక్షల నిర్వహణలో ఎక్కడా అంతరాయం కలగలేదు.మండల విద్యాధికారి (ఎంఈఓ) బి.

శ్రీహరి వెల్లడించిన వివరాల ప్రకారం---

గాంధారి జడ్పీహెచ్ఎస్ కేంద్రంలో మొత్తం 274 మంది విద్యార్థులకు గాను 274 మంది హాజరై శాతం వందకు వంద హాజరు నమోదైంది. పోతంగల్ కలాన్ జడ్పీహెచ్ఎస్ కేంద్రంలో 181 మంది విద్యార్థులకు గాను 180 మంది హాజరై, ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణలో కీలక పాత్ర పోషించిన వైద్య శాఖ, పోలీస్ యంత్రాంగం, చీఫ్ సూపరింటెండెంట్లు , డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లకు ఎంఈఓ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, "పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. అధికారుల సమన్వయంతో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయగలిగారు" అని అన్నారు.



# రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం

## 'డ్రైవ్ సేఫ్ -- అరైవ్ సేఫ్' నినాదంతో పోలీసుల ప్రత్యేక చర్యలు

**గాంధారి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంతో పాటు పిస్కాల్ గుట్ట తాండ గ్రామ పంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు .డ్రైవ్ సేఫ్ – – అరైవ్ సేఫ్" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు రహదారి భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రాణనష్టాన్ని తగ్గించడం ప్రధాన ఉద్దేశంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి చేయడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్‌లోడింగ్ వంటి నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు.99 రోజుల యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో పోలీసులు పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాదవత్ రేణ బాయి రాములు, ఉప సర్పంచ్ రాందాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి శ్రీ, కరోబార్ సురేష్, వాటర్ మాన్ గణేష్, ప్రకాష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మండలంలో 14 గ్రామపంచాయతీలలో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమాలు



## "ప్రజా పాలన -- ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా విస్తృత అవగాహన

**కామారెడ్డి రూరల్ 13 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండల పరిధిలోని 14 గ్రామపంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన -- ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సచివాలయాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు గ్రామస్థాయిలో ప్రజల్లో మంచి స్పందనను పొందాయి.ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత నియమాలపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం, హెల్మెట్ వినియోగం తప్పనిసరి చేయడం, సీట్‌బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించడం, వేగ పరిమితులను పాటించడం వంటి కీలక అంశాలపై ప్రజలకు వివరంగా తెలియజేశారు. అలాగే చిన్నపిల్లలు, విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలనే విషయాలను ఉపాధ్యాయులు వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలందరితో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. "రోడ్డు నియమాలను కచ్చితంగా పాటిస్తాం, ప్రమాదాలను నివారించేందుకు బాధ్యతగా వ్యవహరిస్తాం" అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రతిజ్ఞ కార్యక్రమం గ్రామాల్లో చైతన్యం కలిగించేలా సాగింది. ఈ కార్యక్రమాలకు గ్రామ గ్రామ పంచాయతీ సెక్రెటరీ లు గ్రామ పంచాయతీ సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడీ ఆయాలు, ఆశా వర్కర్లు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామ స్థాయిలో అన్ని వర్గాల ప్రజలు ఒకే వేదికపై చేరి రోడ్డు భద్రతపై చర్చించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గర్గుల్ సర్పంచ్ చింతాల దివ్య రవి తేజ గౌడ్, ఇస్రోజీవాడి సర్పంచ్ చిందం మల్లేష్, శాద్దిపూర్ సర్పంచ్ రేకులపల్లి పద్మ, షాపూర్ తండా సర్పంచ్ సీతారాం నాయక్, గూడెం సర్పంచ్ యాదగిరి గౌడ్, ఉగ్రవాయి సర్పంచ్ మహేష్ గౌడ్, క్యాసంపల్లి సర్పంచ్ అడపా శ్యామ్, క్యాసంపల్లి తండా సర్పంచ్ భూక్య శ్రీనివాస్, రాఘవపూర్ సర్పంచ్ ఎడ్ల వీనీలా, కొట్టలపల్లి సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్, నర్సన్నపల్లి సర్పంచ్ రాసమల్ల రవి, లింగాయపల్లి సర్పంచ్ రాజయ్య, తిమ్మక్కపల్లి సర్పంచ్ గుర్రాల లక్ష్మి చిన్న మల్లారెడ్డి సర్పంచ్ బీమాయల లక్ష్మీ రాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రత కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.

ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యం ప్రాణనష్టం కలిగించవచ్చని హెచ్చరించారు. పాఠశాలల ద్వారా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో సురక్షిత సమాజాన్ని నిర్మించవచ్చని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమాలు గ్రామాల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంచడంలో ముఖ్య పాత్ర పోషించాయని, ప్రజలందరూ చట్టాలను పాటించి సురక్షితమైన ప్రయాణాన్ని అలవర్చుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.



## బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 6 మందికి జైలు శిక్ష..

**ప్రజా జ్యోతి బోధన్. ఏప్రిల్ 13..**

బోధన్ మండలంలో గల బిల్లలు గ్రామం ఇందిరమ్మ కాలనీ చెందిన 1) ఈర్నాల హనుమన్లు 2) జి రాములు 3) గణపతి 4) బోధన్ పట్టణంలోని తట్టి కోట్ చెందిన ఇ పోశెట్టి వీరు ప్రజలను ఇబ్బంది కలిగించే విధంగా ఇరువర్గాలు గొడవ పడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న నలుగురికి బోధన్ పోలీసులు వారిపై కేసు నమోదు చేసి బోధన్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు హాజరుపరచగా వారందరికీ వారం రోజుల (7) జైలు శిక్ష విధించినారు

అలాగే బోధన్ బైపాస్ రోడ్డు ప్రక్కన పంట పొలాల్లో మద్యం సేవిస్తున్న పవన్ కళ్యాణ్ మరియు గంగాసాగర్ లకు ఒకరోజు జైలు శిక్ష విధించినారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్13(ప్రజాజ్యోతి);**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలు సోమవారంతో ముగిశాయి. చివరి రోజున విద్యార్థులు సాంఘికశాస్త్రం పరీక్ష రాశారు.మార్చి 14న ప్రారంభమైన పరీక్షలు సోమవారంతో ముగిశాయి.మొత్తం 2 పరీక్షా కేంద్రాల్లో సోమవారం నిర్వహించిన సాంఘిక శాస్త్రం పరీక్షకు 365 మందికి గాను 365 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల వైద్యాధికారి వెంకట్ రెడ్డి తెలిపారు.ఈ రెండు పరీక్షా కేంద్రాలను 19 మంది ఇన్విజిలేటర్లు, ఇద్దరు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇద్దరు డిపార్ట్‌మెంట్ అధికారులు పర్యవేక్షించారు.పరీక్షలు ముగియడంతో పరీక్ష కేంద్రాల నుంచి బయటికి వచ్చిన విద్యార్థులు ఈలలు, కేకలతో ఆనందంతో సందడి చేశారు.పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకున్న అధికారులు, సిబ్బందిని మండల విద్యాధికారి అభినందించారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**రామారెడ్డి ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)**


వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సర్పంచ్ సలావత్ రవి నాయక్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.సోమవారం మండలంలోని గొడుగు మర్రి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మొండి వీరన్న తండాలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సలావత్ రవి నాయక్ మాట్లాడుతూ పాడి రైతులు పండించిన వరి ధాన్యంను కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని దళారులకు విక్రయించవద్దని మోసపోవద్దని తెలిపారు. ప్రభుత్వం వరికి గిట్టుబాటు ధర కల్పించిందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీ బోదాసు శ్రీనివాస్, ఉప సర్పంచ్ శంకర్ నాయక్, ఏఈవో సూర్య ప్రకాష్, వివో అధ్యక్షులు, వివోఏలు మద్దికుంట లావణ్య,తలారి పద్మ, కటికె లావణ్య,కమ్మరి భవాని రైతులు పాల్గొన్నారు

## మర్కల్ లో అంబేద్కర్ జయంతికి సర్వ సుందరం

### -135 వ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు

**సదాశివనగర్, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను మర్కల్ గ్రామంలో నిర్వహించడానికి అంబేద్కర్ సంఘాల సభ్యులు యువకులు సర్వ సుందరంగా సిద్ధం చేశారు.



# బాల శాస్త్రవేత్తల యువికా యంగ్ సైంటిస్ట్ కార్యక్రమానికి చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపిక

**కామారెడ్డి రూరల్ 13 ఏప్రిల్ ప్రజా జ్యోతి**


భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) నిర్వహిస్తున్న యువికా (యంగ్ సైంటిస్ట్. ప్రోగ్రామ్ కార్యక్రమం ద్వారా పాఠశాల స్థాయి విద్యార్థుల్లో అంతరిక్ష శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించడం, శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యం.

ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా సైన్సులో వినూత్న కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను ఎంపికలో భాగంగా చిన్న మల్లారెడ్డిలో తొమ్మిదో తరగతి చదువుతున్న రావుల

నిహారిక ఎంపికైంది. ఇందులో దేశవ్యాప్తంగా ఎంపికైన విద్యార్థులకు ఇస్రో శిక్షణ కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుంది. ఇందులో అంతరిక్ష విజ్ఞానం, ఉపగ్రహాల నిర్మాణం, రాకెట్ల పని విధానం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, గణిత శాస్త్రం వంటి అంశాలపై ప్రాయోగిక మరియు సైద్ధాంతిక శిక్షణ అందిస్తారు. అలాగే ప్రయోగశాల సందర్శనలు, శాస్త్రవేత్తలతో ముఖాముఖి, వివిధ శాస్త్రీయ కార్యకలాపాలు నిర్వహిస్తారు.

ఈ సంవత్సరం యువికా కార్యక్రమానికి ఎంపిక ప్రక్రియలో విద్యార్థుల ప్రతిభ, విద్యార్హతలు, సైన్స్‌పై ఆసక్తి, ఆన్‌లైన్ పరీక్షలో సాధించిన మార్కులు వంటి అంశాలను పరిగణలోకి తీసుకున్నారు. దరఖాస్తులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా స్వీకరించబడగా, మెరిట్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేశారు.

ఈ సందర్భంగా చిన్నమల్లారెడ్డి జడ్‌పీహెచ్‌ఎస్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన లిరావుల నిహారిక, పాఠశాల భౌతిక--రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు లిలిశ్రీ పి. ప్రవీణ్ కుమార్లి ఆధ్వర్యంలో యువికా కార్యక్రమానికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమైంది. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని జాతీయ స్థాయి శాస్త్ర కార్యక్రమానికి ఎంపిక కావడం గొప్ప విషయం అని,ఈ నేపథ్యంలో యువికా కార్యక్రమానికి



ఎంపికైన నిహారిక ను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎస్ రాజు , జిల్లా సైన్స్ అధికారి శ్రీ సిద్ది రామ్ రెడ్డి మండల విద్యాధికారి శ్రీ ఎల్లయ్య , పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సాయి రెడ్డి , ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవడం, ఇస్రో లో జరుగుతున్న పరిశోధనలు, ప్రయోగాలను తెలుసుకోవడం, శాస్త్రవేత్తలతో ప్రత్యక్షంగా కలుసుకునే అవకాశం ఒక గ్రామీణ ప్రాంత విద్యార్థినికి దక్కడం ఎంతో ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు.

ఈ అవకాశం నిహారిక భవిష్యత్తులో శాస్త్రవేత్తగా లేదా ఇంజనీర్‌గా ఎదగడానికి ఒక ముఖ్యమైన మొదటి మెట్టుగా నిలుస్తుందని గౌరవ డీఈఓ గారు తెలిపారు.ఈ విజయంతో ఇతర విద్యార్థులకు కూడా ప్రేరణ లభిస్తుందని అన్నారు. భవిష్యత్తులో ఆమె మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ విజయంతో గ్రామీణ విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తి పెరిగి, మరిన్ని అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా ముందుకు సాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉప్లూర్ లో మహిళా సాధికరత అవగాహనా సదస్సు.

**కమ్మర్ పల్లి ఏప్రిల్ 13,ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి ఉప్లూర్ గ్రామపంచాయతీ పరిధిలో మహిళా సాధికరత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో, భేటీ పడవో కార్యక్రమంపై అవగాహనా సదస్సు నిర్వహించబడింది.

ఈ సందర్భంగా జెండర్ స్పెషలిస్ట్ సౌమ్య మాట్లాడుతూ భేటీ బచావో భేటీ పడవో పథకం ముఖ్య ఉద్దేశాలు, లక్ష్యాలు, అంశాలను వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, చిన్న వయస్సులో పెళ్లిళ్లు జరగడం వల్ల కలిగే ఆరోగ్య మరియు సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు.

అలాగే మిషన్ శక్తి, మిషన్ వత్సల పథకాల గురించి, జెండర్ వివక్ష, డ్రగ్స్ దుర్వినియోగం, సోషల్ మీడియా ప్రభావాలపై వివరణ ఇచ్చారు. మహిళలు మరియు పిల్లల రక్షణ కోసం అందుబాటులో ఉన్న సేవలు, టోల్ ఫ్రీ నంబర్లు 1098 (చైల్డ్ హెల్ప్ లైన్), 181 (వుమెన్స్ హెల్ప్ లైన్) గురించి తెలియజేశారు.

చైల్డ్ మ్యారేజ్ జరుగుతున్న సందర్భాలు గమనించిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ సెక్రటరీ, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, సిబ్బంది, వార్డ్ సభ్యులు, ఐకేపీ మహిళలు పాల్గొన్నారు.



# కొనుగోలు సెంటర్లో ప్రారంభం



సిరికొండ మండలంలో గడుకోలు రావుట్ల కొండూరులో మైలారం గ్రామాల్లోఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు సెంటర్లో ప్రారంభం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు సెంటర్లో సద్వినియోగం చేసుకోవాలని ఐకెపిఎపిఎమ్ సువర్ణ తెలిపారు దళారులను నమ్మి మోసపోవద్దని ఐకెపి ఎపిఎం సువర్ణ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2389, బి గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయలు చెల్లించడం జరుగుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దారు రవీందర్రావు ఎంపీడీవో కే మనోహర్ రెడ్డి గడుకలు సర్పంచ్ సంద్ర లత శంకర్ రావుట్ల సర్పంచ్ రాజ్ కుమార్ కొండూరు సర్పంచ్ నర్మల లతా భాస్కర్ రెడ్డి ఉపసర్పంచులు రొక్కం సంపత్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి గొల్ల ఎర్రన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాకారం రవి , కాంగ్రెస్ నాయకులు తలారి హేమంత్ కోమ్మేటి గంగాధర్ పోచయ్య ఐకెపి సీసీలు సిఏ అన్ని గ్రామాల మహిళా సంఘాల అధ్యక్షురాలు పాల్గొన్నారు

# బినోల సొసైటీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.



నవీపేట్: మండలంలోని నాలేశ్వర్ గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ ఆర్మూర్ లావణ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే తాలు తర్రాలేని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆర్మూర్ శ్రీనివాస్, మాజీ సొసైటీ చైర్మన్ మగ్గరి హనుమాన్లు, మాజీ సర్పంచ్ సరీన్, గ్రామ కమిటీ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వేలవేల బోయిన గ్రామసభ.



నవీపేట్: మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీలో సోమవారం గ్రామ సర్పంచ్ రేఖ రాజేందర్ గౌడ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఇట్టి గ్రామసభలో గ్రామస్తులు పాల్గొనక పోవడంతో గ్రామసభ ప్రజలు లేక వేలవేల పోయింది. ఈ సందర్భంగా కార్యదర్శి సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులు కల్పించడంలో ముఖ్యపాత్ర వహిస్తామని అలాగే భద్రత ప్రమాణాలు పాటిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్ రాజ్, కార్యదర్శి రవీందర్ నాయక్, వార్డు సభ్యులు మహిళ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన హైమద్‌కు వీడ్కోలు

సిరికొండ మండలం గడుకోలు గ్రామపంచాయతీ లో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ ముగ్ధం హైమద్ పదోన్నతి పై ఎంపీవో గా మెదక్ జిల్లాకు వెళుతున్నందుకు గడుకలు గ్రామానికి రెండు సంవత్సరాల మంచి గా సేవలందించాడని గ్రామపంచాయతీ పాలకవర్గం సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద్ర లత శంకర్ ఉపసర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి వార్డు సభ్యులు వేల్పూర్ గంగారెడ్డి గంభీరావుపేట అఖిల్ తలారి హేమంత్ కుమార్ గంగాధర్ కోమిటి భుఖ్య గంగాధర్ అరిగెల సావిత్రి బాణావతి లక్ష్మి లింగంపల్లి పోచయ్య కారోబార్ ఐకెపి సి ఏ స్వామి గ్రామపంచాయతీ పరిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు



# గంజాయి రహిత గ్రామమే లక్ష్యంగా గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం

### యువత మేలుకో గంజాయి మానుకో

### గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి



జక్రాన్ పల్లి , ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి )

జక్రాన్ పల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ సర్పంచ్ రొయ్యల లాస్య నరేష్ , అధ్యక్షతన తీర్మానం యువకుల భవిష్యత్తు కొరకు , పిల్లల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని మూడు తీర్మానాలు చేయడం జరిగింది

మొదటి , తీర్మానం .. గ్రామంలో ఎవరైనా గంజాయి అమ్మిన తాగిన వారి సమాచారాన్ని ఇచ్చిన వారికి 5000 రూపాయల బహుమతి ఇవ్వబడును సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచబడును .

రెండవ , తీర్మానం .. 21 సంవత్సరాల లోపు పిల్లలకు సిగరెట్లు అమ్మిన , గుట్కాలు అమ్మిన ,మద్యం అమ్మిన మరియు ఇతర హానికరమైన మత్తు పదార్థాలు అమ్మిన షాపు యజమానికి 10,000 రూపాయలు జరిమానా విధించబడును .

మూడవ , తీర్మానం .. ఐస్ క్రీమ్ బండ్లు గ్రామంలోకి అమ్మడానికి రాకూడదు ఒకవేళ వచ్చినచో వారికి 5000 రూపాయల జరిమానా విధించబడును .

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గట్టు వినోద్ , పంచాయతి సెక్రటరీ దివ్య , వార్డు సభ్యులు శ్రీధర్ , శేఖర్ , ముత్తన్న , విశాల్ , దినేష్ , రవి , గంగు భాయ్ , అభిజ్ఞ , కవిత , ఫీల్డ్ అసిస్టెంట్ గంగా నరసయ్య , తదితరులు పాల్గొన్నారు

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

### వేల్పూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముత్యం రెడ్డి

ముప్కాల్ : ప్రజాప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం రోజు వేంపల్లి సోసైటీలో వేల్పూర్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మక్కలు, వడ్లు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కె.ముత్యం రెడ్డి మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా క్రయవిక్రయాలు జరిపి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కె.ముత్యం రెడ్డి, వేంపల్లి సర్పంచ్ మహేష్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చందా రవి రెడ్డి, ముప్కాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి, నల్లూర్ సర్పంచ్ గంగాధర్, కొత్తపల్లి సర్పంచ్ గంగాధర్, సీఈఓ అశోక్, వేంపల్లి పాలక వర్గ సభ్యులు మల్లయ్య, సంగేమ్ శేఖర్, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు..



## ఇంటర్ ఫలితాలు విడుదల విద్యార్థుల ప్రతిభ పై మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రశంసలు..

**ప్రజా జ్యోతి బోధన్ రూరల్.. ఏప్రిల్ 13..**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బోధన్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇలియాస్ అలీ ఇంటర్ ఫలితాలు విడుదల అవడంతో మంచి మార్కులతో పాసైన విద్యార్థుల.ప్రతిభ పై ఆయన సంతోషం.వ్యక్తం చేశారు బోధన్ మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాలలో బోధన్ విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారని అలాగే తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని భవిష్యత్తులో మంచి ఉద్యోగం పొంది బోధన్ విద్యార్థులు ఉంటే దేంట్లో తక్కువ కాదని అలాగే భావితరాల వారికి ఈ విద్యార్థులు ఆదర్శం కావాలని భవిష్యత్తులో మంచి ఉద్యోగం సంపాదించి బోధన్ పట్టణంలో ఉన్న ఉపాధ్యాయులకు తము చదువుకున్న కాలేజీలకు మంచి పేరు తీసుకురావాలని ఇలియాస్ అలీ అన్నారు అలాగే బోధన్ పట్టణంలో ఆఫీసర్లమంటూ పట్టపగలే దొంగలు ఇండల్లో చొరబడి దొంగతననీ కీ పాల్పడుతున్నారని తగు జాగ్రత్తలతో ఉండాలని ప్రజలను ఆయన కోరారు



## మండల కేంద్రంలో డేంటల్ హాస్పిటల్ ప్రారంభం



ముప్కాల్ : ముప్కాల్ మండల కేంద్రంలో డేంటల్ హాస్పిటల్ ను సోమవారం రోజు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తోటి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## పంచాయతీ సెక్రటరీకి స్వాగతం

ముప్కాల్ : ముప్కాల్ గ్రామపంచాయతీ నూతన కార్యదర్శిగా శ్రీనివాస్ సోమవారం రోజు పదవి బాధ్యతలు స్వీకరించారు. 18 నెలలుగా ఇక్కడ పనిచేసిన సెక్రటరీ మల్లేష్ యాదవ్ ఆలూరు మండల కేంద్రానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించారు. అదేవిధంగా స్థానిక సర్పంచ్ కొమ్ముల సాయమ్మను మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థినులకు సర్పంచ్ సన్మానం..



**రుద్రూర్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :**

రుద్రూర్ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినులు ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన సందర్భంగా సోమవారం రుద్రూర్ గ్రామ సర్పంచ్ ఇందూర్ సునీత చంద్రశేఖర్ విద్యార్థులను అభినందించి శాలువాతో సన్మానించారు. అనంతరం స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఇలాంటి ఉన్నత మార్కులు సాధించడం చాలా గొప్ప విషయమని, ఇందుకు కృషి చేసిన కేజీబీవీ విద్యాలయం ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయునీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ ప్రధానోపాధ్యాయురాలు శ్యామల, ఉప సర్పంచ్ నిస్సార్, వార్డ్ సభ్యులు పోశెట్టి, ఆమంద్ వెంకటేష్, నరేష్, పార్వతి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలపై గ్రామసభలు




ముప్కాల్ : రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా సోమవారం రోజు ఉదయం మండల కేంద్రంతో పాటు మండలంలోని వేంపల్లి, కొత్తపల్లి, రెంజర్ల, వెంచిర్యాల గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ముప్కాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొమ్ముల సాయమ్మ అధ్యక్షతన గ్రామసభ కొనసాగింది. ట్రాఫిక్ సీఐ రోహిత్ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ కిరణ్ పాల్ మాట్లాడుతూ యువకులు ఎదుగుతున్న సమయంలో గంజాయికి అలవాటు పడి మత్తుకు బానిసై మంచి జీవితాన్ని కోల్పోతున్నట్లు, వారి పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఐస్ క్రీమ్, బర్త్ డే కేక్ లలో డ్రగ్స్ కలుస్తున్నట్లు గుర్తుచేశారు. వాటికి దూరంగా ఉండాలన్నారు. సిగరేట్ వంటి వాటిలో గంజాయిని కలుపుకుని యువత చెడు దారిన పడుతున్నట్లు మాట్లాడారు. అలాంటి వాటిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు, పంచాయతీ సెక్రటరీ లు, ఆయా శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## 99 రోజుల ప్రజాపాలనలో భాగంగా బెల్లాల్

**ప్రజా జ్యోతి. బోధన్ ఏప్రిల్ 13..**

బోధన్ మండలంలోని 99 రోజుల ప్రజా పాలన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో రోడ్డు ప్రమాదాల నివారణకు అలైవ్అలీవ్ శ్రీచెయ్యడం జరిగింది. గ్రామం లో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్/సీట్ బెల్ట్ ధరించాలని. విలేజ్ రోడ్ పోగ్రామ్ ని తయారు చెస్కున్నాము. ఈ సమావేశం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగాధర్, సర్పంచ్ రాజు, వైస్ సర్పంచ్ అన్నపూర్ణ, బోధన్ ఎస్ హెచ్ ఓ వెంకటనారాయణ ఎస్సై భాస్కరాచారి వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

